నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# జగిత్యాల

శుక్రవారం 10 నవంబర్ 2023 | FRIDAY, NOVEMBER 10, 2023 | JAGTIAL | పేజీలు : 12 PAGES


ధర్మపురిలో మంత్రి కొప్పుల నామినేషన్ ర్యాలీకి హాజరైన జనం





ధర్మపురి ఆర్వోకు నామినేషన్ పత్రాలు అందజేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్, చిత్రంలో డీసీఎమ్మెస్ చైర్మన్ డా శ్రీకాంత్ రెడ్డి తదితరులు

▼ జగిత్యాలలో డాక్టర్ మాకునూరి సంజయ్ కుమార్ నామినేషన్ ర్యాలీకి వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తలు



# నామినేషన్ల పండుగ

## కలిసొచ్చిన ముహూర్తం

- దాఖలు చేసిన బీఆర్ఎస్ అభ్యర్థులు
- ధర్మపురి నుంచి కొప్పుల ఈశ్వర్
- జగిత్యాల నుంచి డాక్టర్ మాకునూరి సంజయ్ కుమార్
- చొప్పదండి నుంచి సుంకె రవిశంకర్, వేములవాడ నుంచి చల్మెడ లక్ష్మీనర్సింహారావు

2, మధ్య పేజీలో..



చొప్పదండిలో నామినేషన్ పత్రాలు అందిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్



వేములవాడలో నామినేషన్ పత్రాలు అందజేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావు

జిల్లాలోని బీఆర్ఎస్ అభ్యర్థులు గురువారం నామినేషన్లు దాఖలు చేశారు. మంత్రి కొప్పుల ఈశ్వర్.. ధర్మపురి నృసింహుడి క్షేత్రంలో పూజలు చేసిన అనంతరం అట్టహాసంగా నామినేషన్ వేశారు. జగిత్యాల అభ్యర్థి డాక్టర్ మాకునూరి సంజయ్‌కుమార్ అంబారిపేట వేంకటేశ్వరస్వామి, మార్కండేయ ఆలయాల్లో పూజలు చేసిన అనంతరం పండుగ వాతావరణంలో పత్రాలు సమర్పించారు. ఆ తర్వాత వేలాది మందితో భారీ ర్యాలీ తీశారు. జిల్లా పరిధిలోని చొప్పదండి నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ రెండోసారి నామినేషన్ వేయగా, వేములవాడ నియోజకవర్గ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావు రెండు సెట్లు దాఖలు చేశారు. ఆయాచోట్ల అభ్యర్థులు మాట్లాడుతూ, మీ బిడ్డగా.. మీ మధ్యన ఉన్న తమను ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. మీకు పాలకుడిగా కాకుండా.. సేవకుడిగా పనిచేస్తామని, నియోజకవర్గాలను మరింత ఆదర్శంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు.

**- జగిత్యాల, నవంబర్9**

# కాంగ్రెస్‌తో ప్రమాదం

- ఆ పార్టీ వస్తే రాష్ట్రంలో అన్నీ బందయితయి
- రైతు బంధు దండుగన్న 'హస్తం'ను బొందపెట్టాలి
- ఎవుసానికి మూడు గంటల కరెంట్ ఎట్ల సరిపోతదో చెప్పాలి
- నమ్మి ఓటేస్తే ఆగమైపోతరు.. జాగ్రత్త
- నేను నాయకుడిని కాదు.. మీ సేవకుడిని
- మరోకసారి గెలిపించండి.. మీ వెంటే ఉంటా
- ధర్మపురి అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్

వివరాలు 11లో..

# అన్నీ ఫేక్ హామీలే..

వివరాలు 11లో..

- కాంగ్రెస్, బీజేపీని నమ్మితే మోసపోతరు
- బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం
- నేను మీ బిడ్డను.. ఆశీర్వదించండి
- కోరుట్ల అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల
- కోరుట్ల, మెట్‌పల్లిలో పలు సంఘాలతో సమావేశం



మెట్‌పల్లిలో డ్రైవర్ యూనియన్ సభ్యులతో సెల్ఫీ తీసుకుంటున్న కోరుట్ల నియోజకవర్గ అసెంబ్లీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల



జగిత్యాలలో ఆర్వోకు నామినేషన్ పత్రాలను అందజేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ మాకునూరి సంజయ్‌కుమార్, చిత్రంలో ఎమ్మెల్సీ రమణ, మాజీ మంత్రి రాజేశంగౌడ్, జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత

వివరాలు 11లో..

## జగిత్యాల ప్రజల రుణం

# తీర్చుకోలేనిది

- మరోసారి అవకాశం ఇవ్వండి..
- జగిత్యాలను ఆదర్శంగా తీర్చిదిద్దుతా

30 ఏండ్లలో జరగని అభివృద్ధిని మూడేండ్లలో చేసి చూపించా

జిల్లా కేంద్రంలో 20వేల మందికి గూడు కల్పించా

జగిత్యాల అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ మాకునూరి సంజయ్‌కుమార్

అట్టహాసంగా నామినేషన్ దాఖలు ● తరలివచ్చిన వేలాది మంది అభిమానులు